నాలుగింటికే, ఆవిడ నెంవు తప్పేలా కార్యాలయం కట్టేశారు. ప్రతి ఉదయం పంపుహౌస్ దగ్గిర పడివుంటే ఏదో ఒక ఉదయాన సూర్యోదయమై, భగీరథ దర్శనం కలిగి తృష్ణ తీరుతుందని అభయ మిచ్చి వెళ్లారు. ప్రతిఉదయం పంప్ హౌస్ దగ్గిర పడివుండలేక, పతిదేముడినో పట్టుపట్టింది. అరవింద. మళ్లీ పాలిక వొదిలించాక పనిచేసుక రమ్మంది. పాలికలు లేకుండా మొగుడి జేబులు తనిఖీ చేసి, కార్లో కూర్చోబెట్టి, కాంపౌండ్ బయటికి కారు తోసింది. వీధిలో ఆపి, ఎట్టి పరిస్థితిలోను, విషయాన్ని కంపుకొట్టించి, కాంప్లికేట్ చెయ్యకండని నొక్కి చెప్పింది. చేస్తే ఊరుకోనని బెదిరించింది. గంగాభగీరథ ప్రయత్నాలలో, గది ముందు దర్వాను, గదిలోని

## శ్రీరమణ

## స్వ.ప.

పుట్టిందీ పెరిగిందీ మహాకవి శ్రీ శ్రీ పుట్టిన చోటుకి దక్షిణ దిశగా సరిగ్గా 168 కిలో మీటర్ల దూరాన-

దివిసీమ తుఫాను వచ్చిన రోజుకి వారం ముందు మా పెద్దబ్బాయి మూడో పుట్టినరోజు. వాడు పుట్టేటప్పటికి నా వయస్సు ఇరవై నాలుగు. బ్రహ్మానంద రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన మూడో సంవత్సరంలో ఎస్సెల్సీ ప్యాస్ అయ్యాను. పెళ్లి అయిన కొత్తలో రాసిన ఉత్తరాలు చదివి ముగ్ధురాలై - "ఏవండీ ప్రతి అడ్డమైన వాళ్లూ పత్రికలకి రాస్తున్నారు కాదా - మీరు మాత్రం ఎందుకు రాయకూడదు? పైగా మీ దస్తూరి ముత్యాల కోవలా వుంటుంది కూడాను" అని శ్రీమతి రాచి రంపాన పెడుతుంటే అప్పట్నించి అవిశ్రాంతంగా అవీ యివీ అని లేకుండా అదీ యిదీ అని లేకుండా రాస్తూ వస్తున్నాను.

నా మనసు అంచుల్లో, గుండెపొరల్లో మానవత పుష్కలంగా వుందని మిత్రులు అంటుంటారు. ఎందుకేనా మంచిది ఇ.సి.జి. తీయించు కోమన్నారు.

నా రచనల ద్వారా యీ సమాజంలో ఒక్కరినైనా మార్చకలిగితే - ఒక్కరినైనా కంటతడి పెట్టించ కలిగితే - ఒక్కరినైనా నవ్వించ కలిగితే నా లక్ష్యం నెరవేరి నట్టే! అంత వరకు నిరంతరం... ఇంతే!

(దీనికి బదులుగా నేను మారాననీ, నేను కంటతడి పెట్టాననీ, నేను నవ్వాననీ వందలాది వుత్తరాలు ఈ స్వపరిచయస్థుడికి అందాయి)

బయోడేటాలో కొందరు మరీ బడాయిగా రాస్తుంటారు - కొందరు పజిల్స్ లాగా. అందులో పెద్ద తిరకాసులు దేనికో మనకి తెలియదు. ఆ బాపతులకిది పేరడీ-

-రచయిత

ఆఫీసరు, గద్దించే గుమాస్తాలు, గద్దల్లాంటి సైంధవులని, వారి గుమనించి సాగమని అంది. ఏ గాడిదతో అవసరం వొస్తుందో అంటూ. అలా అన్నంత మాత్రాన దోచిపెట్టి దోపిడీల పాలుబడకండి.

బిందె మోస్తున్నట్లు, బిల్లుల భారంతో అతి నెమ్మదిగా అంబాసిడర్ గాంధీ మార్గపు గతుకుల వైపు గమనమై పోగా, కడవెడు కంతలతో, కంపిస్తున్న కరకమలాలతో పిల్లల అట్లాసులోని భారతదేశపటం చింపి పూజామందిరం చేరుకుంది అరవింద. ధూపదీపనైవేద్యాలతో, అగరొత్తుల వాసనలతో, పూలపత్రాలతో, మందాసములో రక్షణన్ని, దేవతలు, దేవుళ్ళూ ఇంటిని, ఇళ్లున్న దేశాన్ని కాస్తున్నారు. వారి మధ్య భవితవ్యపు రక్షణకై భారత దేశపటాన్ని వుంచింది. కిరీట ధారిణియైన భరతమాత ఆ పటం మధ్యలో ప్రత్యక్షం కాగా, చేతులు జోడించి అనుకుంది అరవింద "అమ్మా! భారతీ- మమ్ము దీవించు. కరెంటు కోతల పాలుజెయ్యక, నీటి ఎద్దడిన పడవెయ్యక, లంచాల రంపాల గురి చెయ్యక రక్షించు! మా మార్గాలు ప్రగతిపథాలయ్యేలా ఆశీర్వదించు తల్లీ!" అని.

"ఈ సమస్యల కన్నింటికీ నేను సులువైన పరిష్కార మార్గం చెబుతాను" అన్నాడు మెడికల్ రిప్రజెంటేటివ్ రమణమూర్తి!

అలా అన్నప్పుడు, రమణమూర్తి రమణమహర్షిలా కనబడ్డాడు సుమలతకు. సుమలత ఘనత వహించిన ముక్కోటి, మూతుల డాక్టర్ ముత్యాలరావు ముద్దుల పట్టి! ఇరవై మూడేళ్ళ ఇందీవరాక్షి! వరుసగా ఆమె పెట్టిన వర పరీక్షలలో, పెళ్ళి కొడుకులంతా పరాజితులై పోగా, స్వయంవర సంయుక్తలా పూలహారం పట్టుకుని, పృథ్వీపతి కాకపోయినా రమణమూర్తి పతిగా పనికి వస్తాడా అని పరిశీలిస్తోంది. ప్రస్తుత పరీక్షలో రమణమూర్తి రాటుదేలి పోతుంటే,సుమస్య తేలికైనట్లనిపించి, తియ్యని తలపుల, తలంబ్రాల మునకల తేలుతోంది సుమలత!

ఉదయం ఎనిమిదింటి ప్రాంతాల్లో వాళ్ళిద్దరిపుడు పార్కులో పచ్చని గరిక మీద ప్రక్కప్రక్కగా కూర్చుని వున్నారు. రమణమూర్తి ఉద్యోగ ధర్మమా అని ఉదయ సంధ్యలు తారుమారుగా, ఉద్యానవనంలో, ఉషోదయ కాలాన కలుస్తుంటారు వాళ్లు. ముత్యాల కాలనీ చివర్లో వున్న ఈ ఉద్యానవనం పేరు ముత్యాల పార్కు. దాని ఎదురుగా వున్న బాట, ముత్యాలు దుల్లేలా ముచ్చటగా సింగారింపబడిన సినలైన సిమెంటు బాట! మూడంకె చుట్టి, పోవర్ బ్రిడ్జిపై పిల్లి మొగ్గ వేసి, ముత్యాలరావు మూడంతస్తుల మేడ ముందు మేనిపాన్పు పరచి, గతి తప్పి గాంధీమార్గాన్ని చేరు కుంటుందా మార్గపథము. సిమెంటు బాటకు, అందులోని సిమెంటు తొట్లకు, అక్కడి లోటకు, తోట అవతలి సిమెంటు ఫ్యాక్టరీకి ముత్యాల పేర్లు రావటానికి ముత్యాలరావే కారణం!

ఒకప్పుడు ముక్కు, మూతుల ముత్యాలరావు పేషంట్ల ప్రాణాల మటుకే లెక్కబెట్టాడు. రక్త పరీక్షలతో వాళ్ల రక్తం కళ్ల జూశాడు. మల మూత్రాలు మథించి మర్సిడెజ్ కారు కొన్నాడు. బంగాళా కట్టాడు. బొబ్బకుక్కలని, బాంకు బ్యాలెంసులనీ పెంచాడు. బ్లాక్ మనీ స్లేబ్యాకుల తేలాడు. ఇంగితమెరిగిన ముత్యాలరావు ఈ పసుపన్నీ, పసుపుబట్టలు తొడిగి, పచ్చ కంకణం కట్టి పదిలంగా, పకడ్బందీగా చేసినా, అసూయని కేంద్రంగా చేసుకున్న అస్మదీయులు కొందరు దాడులు జరిపారు. మర్సిడెజ్ మరల పీకి, సీట్లు కుళ్ళు బొడిచి, అందులోని నోట్ల కట్టలని, కమ్మగా కట్ట కట్టుకు పోయారు.